క్లుప్తంగా

చిలప్‌చెడ్ వ్యవసాయాధికారిగా రాజశేఖర్‌గౌడ్



చిలప్‌చెడ్‌లో ఏఓ రాజశేఖర్‌ను సన్మానిస్తున్న రైతులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండల వ్యవసాయాధికారిగా రాజశేఖర్ గౌడ్ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. మనోహరాబాద్ మండలంలో వ్యవసాయాధికారిగా విధులు నిర్వర్తించిన రాజశేఖర్ బదిలీపై చిలప్‌చెడ్‌కు వచ్చారు. చిలప్‌చెడ్‌లో ఏఓగా విధులు నిర్వహించిన బాల్‌రెడ్డి హవేళీఘనపూర్‌కు బదిలీ అయ్యారు. ఈ క్రమంలో ఏఓ రాజశేఖర్‌గౌడ్‌ను పలువురు మండల రైతులు శాలువాలు కప్పి సన్మానించారు.

రైతుందరికీ రుణమాఫీ

శివ్వంపేట(నర్సాపూర్): అర్హులైన రైతులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ అవుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్‌గుప్తా అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 2018 డిసెంబర్ నుంచి 09-12-2023 వరకు రైతులు తీసుకున్న రుణాలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తుందన్నారు. రుణమాఫీలో పేర్లు లేని రైతులు వారికి సంబంధించిన వివరాలు వ్యవసాయ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

బీజేపీలో చేరికలు

రామాయంపేట(మెదక్): మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సమక్షంలో నిజాంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. మంగళవారం రామాయంపేటలో జరిగిన సమావేశంలో బీజేపీలో చేరారు.

జీరో కరెంట్ బిల్లులు రానివారు దరఖాస్తు చేసుకోండి

రామాయంపేట(మెదక్): జీరో కరెంట్ బిల్లులు రానివారు మున్సిపల్ కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. బుధవారం నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈమేరకు లబ్ధిదారులు తాజాగా దరఖాస్తు ఫారం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు ప్రతి, ప్రజాపాలనలో చేసిన దరఖాస్తు ప్రతిని కార్యాలయంలో అందజేయాలని చైర్మన్ సూచించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): జీరో కరెంట్ బిల్ రానివారు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు.

విద్యుత్ శాఖలో పదోన్నతులు



ఆర్డర్ కాపీలను అందిస్తున్న డీఈ రాజేందర్

తూప్రాన్: పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో జూనియర్ లైన్‌మెన్ నుంచి అసిస్టెంట్ లైన్‌మెన్‌గా 45 మంది, ఇద్దరు లైన్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు పొందారు. వారికి డివిజినల్ ఇంజనీరింగ్ అధికారి రాజేందర్ చేతుల మీదుగ ప్రమోషన్ పొందినా.. వారికి ఆర్డర్ కాపీలు పట్టణ పరిధిలోని పోతరాజుపల్లి విద్యుత్ డీఈ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం యూనియన్ మెదక్ సర్కిల్ జిల్లా సెక్రెటరీ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు రాములు, సెక్రటరీ వెంకటేష్, జేఏఓ దేవిక, మధుసూదన్ రెడ్డి, రాజు, శేఖర్, కిరణ్, చంద్రమౌళి కిషన్, రమేశ్, భూమయ్య, తిరుపతి, ప్రశాంత్, రాజేందర్, రాజయ్య సురేందర్, సందీప్, భవాని పాల్గొన్నారు.

'ఐక్యతతోనే హక్కులు సాధ్యం'

మెదక్ మున్సిపాలిటీ: మున్నూరు కాపు సమాజం ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో మౌన దీక్ష చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, జిల్లా నాయకులు మహిపాల్, కోఆర్డినేటర్ పట్టణాధ్యక్షుడు గట్టేశ్, మల్లేశం, ప్రసాద్, విజయ్, రాజు, అశోక్, అనిల్, శేఖర్, యువక మండలి సభ్యులు వినోద్, అవినాష్ పాల్గొన్నారు.

ఓటరు సవరణ

చేగుంట(తూప్రాన్): ఓటరు సవరణను ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 18 వరకు ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించేందుకు బీఎల్‌ఓలకు శిక్షణ కల్పించినట్లు తెలిపారు.

వానొస్తే వణుకే..

- మూడు రోజులుగా అక్కల బస్తీలో ఇళ్లలోకి వరదనీరు
- ఆందోళన చెందుతున్న కాలనీవాసులు



గొట్టిముక్కులలో వర్షానికి కూలిన ఇల్లు



అక్కల బస్తీలో రోడ్డుపై పారుతున్న వరద నీరు



ఇంట్లోకి వచ్చిన వరద నీటిని ఎత్తి పోస్తున్న మహిళ

రామాయంపేట(మెదక్): మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మున్సిపాలిటీ పరిధిలోని అక్కల బస్తీవాసులు ఆందోళన చెందుతున్నారు. వరుసగా మూడు రోజులుగా ఇళ్లలోకి వరదనీరు ప్రవేశిస్తుంది. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో కాలనీలో రహదారులు, మురుగు కాల్వల నీరు పొంగిపొర్లి ఇళ్లలోకి వచ్చాయి. రహదారులపై వరదనీరు నేరుగా ఇళ్లలోకి వచ్చిన వరద నీటిని మహిళలు బకెట్లతో బయటకు ఎత్తి పోస్తున్నారు. ఈ విషయమై అధికారులు పట్టించుకోకపోతే ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

వర్షానికి కూలిన ఇల్లు

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి అలిగె కిష్టమ్మ అనే మహిళ ఇల్లు కూలింది. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలడంతో ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితురాలు కోరుతోంది. ఈ వర్షాలతో ఆరుతడి పంటలకు మేలు చేకూరింది.

రుణమాఫీపై ఆందోళన వద్దు



టేక్మాల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏఓ



చిలప్‌చెడ్‌లో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): అర్హులైన రైతులకు తప్పనిసరిగా రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని చిలప్‌చెడ్ మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన రుణమాఫీ కాని రైతులు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు సాంకేతిక కారణాలు, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ కార్డుల్లో తప్పులు, పాస్‌బుక్కు నంబర్లు లేనివి, తదితర కారణాలతో పలువురు రైతుల రుణమాఫీ జరగలేదన్నారు. అదే విధంగా రూ. 2 లక్షలు పైబడి రుణం ఉన్న రైతులు రూ. 2 లక్షలు పోగా, మిగతా రుణం తిరిగి చెల్లించే విషయమై మరో మూడు రోజుల్లో పూర్తిస్థాయి ఆదేశాలు వెలువడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు భూపాల్, రమ్య, రైతులు పాల్గొన్నారు.

నార్సింగిలో..

చిన్నశంకరంపేట(మెదక్): రుణమాఫీ కాని రైతులు నార్సింగి మండల కేంద్రంలో నార్సింగి ఏఓ యాదగిరికి ఫిర్యాదులు స్వీకరించారు.

రైతు సమస్యలపై దరఖాస్తు చేసుకోండి

టేక్మాల్(మెదక్): ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీలో ఎటువంటి సమస్యలున్నా.. దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాం ప్రసాద్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు టేక్మాల్ రైతువేదికలో రైతు రుణమాఫీ ఫిర్యాదుల స్వీకరణ – పరిష్కార కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ... రుణమాఫీ కానీ రైతులు పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ స్టేట్ మెంట్, బ్యాంక్ ఖాతాపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లు వ్యవసాయాధికారులకు అందించాలన్నారు. గ్రామాల్లోని రైతులు ఎటువంటి దిగులు చెందాల్సిన పనిలేదని తమ దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం అర్హతను బట్టి రుణమాఫీ చేస్తుందని తెలిపారు. రుణమాఫీ కానీ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఒకే వార్డుగా గాంధీనగర్‌ను గుర్తించాలి



ఎంపీడీఓకు వినతి పత్రం అందిస్తున్న గాంధీనగర్ కాలనీవాసులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని గాంధీనగర్‌ను ఒకే వార్డుగా గుర్తించాలని కాలనీ ప్రజలు కోరారు. మంగళవారం చిన్నశంకరంపేట ఎంపీడీఓ దామోదర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో గాంధీనగర్‌లోని ఓటర్లను చీల్చి భాగిర్థిపల్లి, ద్యాపోనిగడ్డ ఓటర్లుగా విభజించడంతో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అధికారులు స్పందించి గాంధీనగర్ కాలనీ ఓటర్లను ఒక పంచాయతీ వార్డుగా గుర్తించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గాంధీనగర్ కాలనీకి చెందిన మాసాయిపేట లక్ష్మణ్, గుడిబండ శోభ, ముంద్రాతి రాజమణి, ఎల్లమ్మ, నర్సమ్మ, రాణమ్మ, సుగుణ, లక్ష్మి పాల్గొన్నారు.

సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

మెదక్ కలెక్టరేట్: ఇటీవల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరఫున కలెక్టర్‌ను సన్మానించారు. అంతకు ముందు సివిల్ సప్లయ్ డీఎం హరికృష్ణ, డీఎస్‌ఓ బ్రహ్మారావులను కలిశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేశం, సభ్యులు మధు, పురుషోత్తం, అశోక్, చంద్రశేఖర్, వెంకన్న, రవికాంత్, వెంకటేశం, రమేష్‌చందర్, బోనాలశ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ వర్తింపజేయాలి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని చిన్నఘనాపూర్ పీఏసీఎస్ పరిధిలోని రైతులకు రుణమాఫీ వర్తింప చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార సంఘం జాయింట్ సెక్రెటరీని కలిసి వినతిపత్రం అందజేసినట్లు సంఘం పాలకమండలి సభ్యులు మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ నాగయ్య, వైస్ చైర్మన్ రాజాగౌడ్, డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి, నాగరాజు, నర్సింలు, సీఈఓ కృష్ణ అన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రుణమాఫీ కాలేని రైతుల కోసం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేశారు. కార్యక్రమంలో శెనిగపల్లి రాజ్యం, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

తండాలను పంచాయతీగా చేయాలి

తండావాసుల డిమాండ్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొత్తపల్లి, గోప్యతండా, దయ్యాలతండా, తేజ్యతండాలను కలిపి కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తండావాసులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లితో పాటు తండావాసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తపల్లి గ్రామంతోపాటు తండాలను కలిపి 624మంది ఓటర్లు, 515మంది జనాభా ఉన్నారని చెప్పారు. కొత్త పంచాయతీ ఏర్పాటుకు 500 జనాభా ఉంటే సరిపోతుందన్నారు. ప్రస్తుతం సలాబత్‌పూర్ పంచాయతీలో కొత్తపల్లి ఉండగా అదే సలాబత్‌పూర్ పంచాయతీ నుంచి ఏర్పడిన పీర్లతండా పంచాయతీ పరిధిలో దయ్యాలతండా, గోప్యతండా, తేజ్యతండాలు ఉన్నాయన్నారు. గ్రామ పంచాయతీకి మూడు కిలోమీటర్ల దూరం ఉందన్నారు. రేషన్ పింఛన్ తెచ్చేకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. కొత్తపంచాయతీ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపినప్పటికీ నూతన పంచాయతీ ఏర్పాటు కాలేదన్నారు. అధికారులు స్పందించి.. గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి సమస్య తీర్చాలని బాలయ్య, భాస్కర్, బీమ్లా, సంగ్య, రవీందర్ తదితరులు కోరారు.



మాట్లాడుతున్న తండావాసులు

రాఖీ కట్టేందుకు అనుమతివ్వని అధికారిపై చర్యలు



మాట్లాడుతున్న ఎల్లం

మెదక్‌జోన్: రక్షాబంధన్ రోజు మంచిర్యాల జిల్లా రామకిష్టాపూర్, సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం, బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో రాఖీ కట్టడానికి అనుమతి లేదని చెప్పిన అధికారులను సస్పెండ్ చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు ఎల్లం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు రాఖీ కట్టనివ్వని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, తపస్ బాధ్యులు గోపాల్, ప్రవీణ్, సంతోష్, మల్లారెడ్డి, ఉమ్లా నాయక్ పాల్గొన్నారు.

హిందువులకు రక్షణ కల్పించాలి



పెద్దశంకరంపేటలో ర్యాలీలో పాల్గొన్న హిందూ సంఘాలు

పెద్దశంకరంపేట(మెదక్): బంగ్లాదేశ్‌లో హిందువులు, దేవాలయాలకు రక్షణ కల్పించాలని కోరుతూ పెద్దశంకరంపేటలో మంగళవారం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హిందువులకు సంఘీభావంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేశారు. పట్టణ పురవీధులగుండా సాగిన ర్యాలీకి ఎస్‌ఐ శంకర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు విగ్రాం సుభాష్‌గౌడ్, విగ్రాం రాజన్‌గౌడ్, రాజేశ్వరరావు, హిందూసంఘాలు బాధ్యులు సీతారాం, కృష్ణమూర్తి, కందుకూరి రవీందర్, రవివర్మ, వీరప్ప, శ్రావణ్, శ్రీహరి, క్రాంతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో రాఖీ సందడి



ఎల్లుపేటలో రాఖీ కడుతున్న విద్యార్థులు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో

టేక్మాల్(మెదక్): మండలంలోని ఎల్లుపేట, కాద్లూర్, బొడ్మట్‌పల్లి, ఎలకుర్తి గ్రామాల్లో పాఠశాలల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం రాఖీ పండుగను నిర్వహించారు. సంఘ్ సేవక్ సభ్యులు పండుగ ప్రత్యేకత, దేశభక్తి, ధర్మం గురించి తెలియజేస్తూ పాఠశాలలోని విద్యార్థులతో ఒకరినొకరికీ రాఖీలు కట్టించారు. ప్రతీ ఒక్కరు హిందుధర్మాన్ని పాటించాలని కోరారు. ఇందులో జిల్లా గ్రామీణ వికాస్ ప్రముక్ రాములు, కృష్ణారెడ్డి, ఖండ కార్యవాహ దుర్గేష్, ఖండ సహ కార్యవాహ మోహన్ తదితరులు పాల్గొన్నారు

కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



నిజాంపేటలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ మండల నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి వెల్దుర్తి మండలంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీకి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



పెద్దశంకరంపేటలో కొవ్వొత్తుల ర్యాలీ



మనోహరాబాద్‌లో ర్యాలీలో మహిళలు

మనోహరాబాద్(తూప్రాన్): కోల్‌కత్తాలో వైద్యురాలిపై అమానుషంగా లైంగికదాడికి పాల్పడి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళలు కోరారు. మంగళవారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని జేఎంజే స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల దుర్గావాహిని మహిళా విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో దుర్గావాహిని సభ్యులు వైష్ణవి, మౌనిక, కృత్తిక, భజరంగ్‌దళ్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): కోల్‌కత్తాలో వైద్యురాలిపై అమానుషంగా లైంగికదాడితో పాటు హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు, మెడికల్ దుకాణాల సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్, వైద్యులు శ్రీనివాస్, జంగం రాఘవులు, ఫణికుమార్, పాల్గొన్నారు.

దోమలు కుట్టకుండా చర్యలు

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.హుస్సేన్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా. హుస్సేన్

మెదక్‌జోన్: దోమలు పుట్టకుండా, కుట్టకుండా చర్యలు తీసుకోవాలని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డా. హుస్సేన్ పేర్కొన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. దోమలతో వచ్చే వ్యాధులు, నివారణ, వ్యాధులు రాకుండా జాగ్రత్తల గురించి అధ్యాపకులు వివరించారు. కార్యక్రమంలో అధికారులు తిరుమలరెడ్డి వృక్షశాస్త్ర డాక్టర్ నాగేందర్ రావు, అధ్యాపకులు డాక్టర్ శరత్ రెడ్డి, శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

జీఎమ్మార్ ఆధ్వర్యంలో ప్లాంటేషన్



మొక్కలు నాటుతున్న ఎన్‌హెచ్‌ఎఐ పీడీ శ్రీనివాస్‌రావు

తూప్రాన్: జీఎమ్మార్, వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద మియావాకీ ప్లాంటేషన్ – మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్ బ్యానర్‌ను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేషనల్ హైవేలను పచ్చదనంతో నింపే దృక్పథాన్ని సాకారం చేయడమే లక్ష్యం అన్నారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఎఐ) వివిధ ప్రదేశాల్లో జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న ల్యాండ్ పార్శిల్స్‌లో మియావాకీ ప్లాంటేషన్‌ను నాటడానికి ఒక ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు. మియావాకీ ప్లాంటేషన్లను స్థాపించడానికి వివిధ ప్రదేశాల్లో 53 ఎకరాలకు పైగా మొత్తం భూభాగాన్ని గుర్తించామని వివరించారు. ఇందులో భాగంగా మహాత్మ జ్యోతి బాపులే, సాంఘిక సంక్షేమ విద్యాలయాల విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జీఎమ్మార్ హైవేస్ ప్రతినిధి శంకర్ గణేశన్, హేమ్రాత్ రెడ్డి, వెంకటరమణ, ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **కలప తరలిస్తున్న లారీ సీజ్**

కౌడిపల్లి(నర్సాపూర్): అనుమతి లేకుండా కలప తరలిస్తున్న లారీని సీజ్ చేసినట్లు కౌడిపల్లి రేంజ్ డిప్యూటీ ఎఫ్‌ఆర్‌ఓ రాజమణి మంగళవారం తెలిపారు. మండలంలోని భుజరంపేట వైపు నుంచి లారీలో ఎలాంటి అనుమతి లేకుండా కలప తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు చెప్పారు.

◆ **భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలి**

నర్సాపూర్: ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 21న చేపట్టిన భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దాడిగ నరేశ్ కోరారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... మాల ఉపకులాలకు చెందిన వారందరు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. మాల ఉపకులాలు తమ అస్థిత్వం కాపాడుకోవడానికి, తమ పిల్లల భవిష్యత్‌ను కాపాడడానికి ఉద్యమం చేయాలని అన్నారు. నర్సాపూర్‌లోని చౌరస్తాలో ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

◆ **రైతుల అక్రమ అరెస్టులు అన్యాయం**

పాపన్నపేట(మెదక్): రుణమాఫీ కాలేదని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులపై అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని అన్నారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుందని చెప్పారు. ప్రభుత్వం రైతులందరికీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

◆ **విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి**

టేక్మాల్(మెదక్): విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాసాల నాగభూషణం ఎడ్లతో వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నాడు. నిత్యం మాదిరిగానే సోమవారం రాత్రి ఎడ్లను కొట్టంలో కట్టేశాడు. మంగళవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు కొట్టంలో కరెంట్ తీగలతో విద్యుత్‌షాక్ తగిలి ఎద్దు మృతి చెందింది. సంఘటన స్థలానికి విద్యుత్ లైన్‌మెన్ రమేశ్‌నాయక్, అశోక్ చేరుకొని వివరాలను సేకరించారు. మృతి చెందిన ఎద్దు సుమారుగా రూ.80వేల విలువ ఉంటుందని బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

◆ **పదోన్నతి**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట లైన్‌మెన్ నాగరాజ్ లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. మెదక్ డీఈ కృష్ణరావు మంగళవారం లైన్‌మెన్‌కు పదోన్నతి ఉత్తర్వులు అందించారు.

ప్రభుత్వ భూములు కాపాడేందుకు కృషి

నర్సాపూర్: ప్రభుత్వ, శిఖం భూములు కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని తహసీల్దార్ శ్రీనివాస్ చెప్పారు. సోమవారం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ, శిఖం భూముల రికార్డులు పరిశీలించనున్నట్లు చెప్పారు. ధరణి సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల్లో 80శాతం పరిష్కరించబడ్డాయన్నారు. ఇంకా ఇరవై శాతం ఫిర్యాదులు ఉన్నాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.

భూ సమస్యల పరిష్కరానికి కృషి

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ తులసీరాం అన్నారు. టేక్మాల్ మండల నూతన తహసీల్దార్‌గా తులసీరాం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు టేక్మాల్‌లో తహసీల్దార్‌గా పని చేసిన కృష్ణ వెల్దుర్తి మండలానికి బదిలీపై వెళ్లారు. వెల్దుర్తిలో పని చేస్తున్న తులసీరాం టేక్మాల్‌కు బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

మెదక్ తహసీల్దార్‌గా లక్ష్మణ్‌బాబు

హవేళిఘణాపూర్(మెదక్): పాపన్నపేట తహసీల్దార్‌గా పని చేసిన లక్ష్మణ్‌బాబు మంగళవారం మెదక్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. మెదక్ తహసీల్దార్‌గా పని చేసిన శ్రీనివాస్ నర్సాపూర్‌కు బదిలీపై వెళ్లారు.